
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం /జూన్ 26 / 2023
https://vijayamdaily.com



# కలుస్తారా..? కలిసిపోతారా..?

- ఢిల్లీకి చేరిన పొంగులేటి, జూపల్లి అండ్ టీమ్
- నేడు మధ్యాహ్నం 3గంటల రాహుల్ గాంధీతో భేటి
- ఢిల్లీలోనే పార్టీలో చేరనున్న పొంగులేటి, జూపల్లి అండ్ టీమ్..?
- జులై 2న లేదా 4న సీఎల్పీ నేత భట్టి ముగింపు సభ
- హాజరుకానున్న రాహుల్, నలుగురు సీఎంలు, జాతీయ నాయకులు
- అదే రోజున భారీగా పార్టీలో చేరనున్న నాయకులు, కార్యకర్తలు
- ఏర్పాట్లు చేస్తున్న నాయకులు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రాజకీయాల్లోనే హాట్ పేవరేట్ పొలిటిషయన్‌గా పేరుగాంచిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి చేరారు. అభిమానులు, అనుచరులు, ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎప్పుడు ఏ పార్టీలో చేరతారు..?ఎక్కడ చేరతారు..?అని నెలల తరబడి ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన అభిమానులకు, అనుచరులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వీట్ న్యూస్ అందించారు.. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తన అనుచరులతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు భద్రాద్రికొత్తగూడెం జడ్పీచైర్మన్ కోరం కనకయ్య,మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఆయా నియోజకవర్గ బాధ్యులు కోటా రాంబాబు, తెల్లం వెంకట్రావ్, అదినారాయణ, మద్దినేని స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, విజయబాయి, వైరా నియోజకవర్గం నుంచి మున్సిపల్ చైర్మన్ జయపాల్ తదితరులు ఢిల్లీకి వెళ్లారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలతో పాటు వారి అనుచరులు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. వారందరు సోనియా గాంధీ నివాసంలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు రాహుల్ గాంధీతో భేటి అవనున్నారు. అసలైతే ఉదయం 10గంటలకే సమయం ఇచ్చినప్పటికి రాహుల్ గాంధీకి అత్యవసర సమావేశం ఉండటంతో పొంగులేటి, జూపల్లి తో మధ్యాహ్నం 3గంటలకు మీట్ అవుతానని రాహుల్ గాంధీ కార్యాలయం నుంచి సమాచారం వచ్చింది. దీంతో వారందరు కాంగ్రెస్ భవన్ లో విశ్రాంతి తీసుకోనున్నారు.



➤ వివరాలు 02లో..

# మీ వెంటే నడుస్తా..

## మీఅందరి అభిష్టానమే నా నిర్ణయం

- అనుచరులందరు కాంగ్రెస్‌లో చేరమంటున్నారు
- త్వరలో శ్రీనివాస్ రెడ్డిని కలుస్తా
- ఇల్లెందు రాజకీయాన్నే మార్చే శక్తి మీలో ఉంది
- ప్రజల సమస్యలను పరిష్కరించలేనోళ్లను ఇంటికి పంపించాలి
- స్పష్టం చేసిన మడత వెంకట్ గౌడ్
- ఇల్లెందులో నూతన కార్యాలయం ప్రారంభించిన మడత దంపతులు
- తరలివచ్చిన అన్ని వర్గాల ప్రజలు
- గజ మాలలు. సత్కారాలతో హోరు

➤ వివరాలు 02లో..

(ఇల్లెందు-విజయం న్యూస్)

మీ వెంటే నడుస్తా.. మీ అభిప్రాయం..అభిష్టానమే నా నిర్ణయం.. ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ వైపు వెళ్లమంటున్నారు.. మీరు ఏది తలిస్తే అది చేస్తా.. నా భవిష్యత్ ను మీ చేతిల్లో పెడుతున్నాను.. మీరు ఆశీర్వదిస్తారని ప్రగాఢంగా నమ్ముతున్నాను.. ఇల్లెందు రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చే శక్తి మీకే ఉంది..





# ఖమ్మం నుంచే బీఆర్ఎస్ పతనం ఆరంభం

- ఖమ్మంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ
- 3లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం
- ఈ సభకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రులు హాజరు
- బీఆర్ఎస్ అంతానికి బహిరంగ సభే పునాది
- గల్లీగల్లీ నుంచి జనం స్వచ్ఛందంగా తరలిరావాలి
- విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి సంబాని, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

➤ వివరాలు 02లో..

# కలుస్తారా..? కలిసిపోతారా..?

**మొదటి పేజీ తరువాయి..**

**- కలిసి వస్తారా..? కండువ వేసుకుని వస్తారా..?**

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గాను రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, టిక్కెట్ల విషయంపై చర్చించేందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు అండ్ టీమ్ సభ్యులు ఆదివారం ఢిల్లీ వెళ్లారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు రాహుల్ గాంధీతో మాట్లాడనున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు. ఖమ్మం జిల్లాలో తాజా పరిస్థితులను పొంగులేటి వివరించనున్నారు. టిక్కెట్ల విషయంలో ఇప్పటికే ఒక లెక్క తెలిందనే ప్రచారం జరుగుతోంది. మరికొన్ని సీట్లు కేటాయించాలని అడిగే అవకాశం ఉంది. ఇక వ్యాపార రిత్యా బీజేపీ పార్టీ బెదిరింపులకు దిగే అవకాశం ఉందని, ఆ విషయంపై కూడా చర్చించే అవకాశం లేకపోలేదు. చర్చల అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీతో మీట్ అయిన తరువాత అక్కడే కాంగ్రెస్ పార్టీలో చేరతారా..? ఖమ్మం జిల్లాకు వచ్చి అభిమానులు, అనుచరులాందరి సమక్షంలో పార్టీలో చేరతారా..? అనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతోంది.. ఖమ్మంలోనే అందరి సమక్షంలో చేరతానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే అనేక మార్లు చెప్పినప్పటికి రాజకీయ సమీకరణాల్లో భాగంగా రాహుల్ గాంధీతో చర్చ అనంతరం పార్టీలో చేరే అవకాశం దని తెలుస్తోంది. ఏఐసీసీ నుంచి విజయం ప్రతినిధికి అందిన సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం 3.30గంటలకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావుతో పాటు వారి అనుచరులు, ఎమ్మెల్యే ఆశావాహులు రాహుల్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. అక్కడ తాత్కాలికంగా పార్టీలో చేరిన అనంతరం వచ్చేనెల మొదటి వారంలో ఖమ్మంలో జరిగే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముగింపు సభ రోజున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అఫిషల్ గా పార్టీలో చేరే అవకాశం ఉంది. అందుకే ఈ సభకు భారీగా జన సమీకరణ చేసేందుకు పొంగులేటి టీమ్ అద్భుతమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

**- 3 లక్షలమందితో బహిరంగ సభ**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించాలని భట్టి విక్రమార్కి నిర్ణయించారు. ఈ సభకు ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ, నలుగురు సీఎంలు, జాతీయ అధ్యక్షుడు ఖర్గే, జాతీయ స్థాయి నాయకులు ఈ సభకు అతిథులుగా హాజరుకానున్నట్లు సమాచారం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో రాహుల్ గాంధీ మీటింగ్ పూర్తైన తరువాత ఏ రోజున బహిరంగ సభ నిర్వహించాలనేది తేది ఖరారు కానుంది. జులై 2న లేదంటే 4న ఖమ్మంలో బహిరంగ సభకు రాహుల్ గాంధీ వచ్చే అవకాశం ఉంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2వ తారిఖున రాహుల్ గాంధీ వస్తున్నట్లు ఆయన వర్గీయులు ప్రచారం చేస్తున్నప్పటికి పక్కా సమాచారం కాదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అల్లుడు దయాకర్ రెడ్డి కొట్టిపారేస్తున్నారు. అయితే ఇద్దరు అగ్రనాయకులు నాయకత్వం వహిస్తున్న ఈ సభకు సుమారు 3లక్షల మందిని తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. అందుకు గాను పార్టీ నాయకులతో ఇప్పటికే కమిటీలను ఏర్పాటు చేసిన జిల్లా డీసీసీ ప్రత్యేక ఏర్పాట్లలో నిమగ్నమైయ్యారు. ఇప్పటికే ఖమ్మంలోని మూడు గ్రౌండ్ లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏదో ఒక స్థలాన్ని ఫైనల్ చేసి సభ ఏర్పాట్లు చేయనున్నారు. మొత్తానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఖమ్మం జిల్లా రాజకీయాలు పూర్తిగా మారిపోనున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా పుంజుకునే అవకాశం ఉంది.

# మీ వెంటే నడుస్తా..

**మొదటి పేజీ తరువాయి..**

రాబోయే ఎన్నికల్లో పెనుమార్పులు తప్పవు.. ప్రజాస్వామ్య రాజ్యం రావాలంటే ప్రజలందరు ఆలోచించాలని సీనియర్ నాయకులు మడత వెంకట్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక సీతారామ టాకీస్ వెనుక వీధిలో గల వ్యక్తా హౌస్ లో మడత దంపతులు క్యాంపు కార్యాలయాన్ని అదే బస్తీకి చెందిన ఆయన ఆత్మీయ మిత్రుడు, ప్రముఖ కూరగాయల వ్యాపారి గౌస్ ప్రారంభించారు. ముందుగా యువత పట్టకులు పేల్చి స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి, శాలువా కప్పి సత్కరించారు. యువత అభిమానం ఉప్పొంగింది.. అన్ని వర్గాల ప్రజల ఉత్సవం ఉరకలేసింది.. వృద్ధులు ఆప్యాయతగా ముద్దాడుతూ ఆశీర్వదించారు.. తమ నేత వచ్చాడంటూ.. తమ వెంటే ఉంటాడంటూ సంతోషాన్ని వెళ్ళబుచ్చారు. అనంతరం సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రమా వెంకట్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ కలసి తన పేరు మీద ఏక్తా హౌస్‌లో మడత దంపతుల కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ కూరగాయల వ్యాపారి షేక్ గౌస్, ఇతర వర్గాల ప్రజలు ఒక వేదికగా కూర్చుని ఇష్ట గోష్టిగా మాట్లాడుకోవడం చర్చించుకోవడం స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి ఏక్తా హౌస్ను ఏర్పాటు చేసుకోవడం గొప్పగా ఉందన్నారు. మున్సిపాలిటీలోని 24 వార్డుల నుండి అన్ని వర్గాల ప్రజలు తన మీదున్న అభిమానంతో స్వచ్ఛందంగా తరలివచ్చి ఆశీర్వదించడం మర్చిపోలేని ఘట్టమన్నారు. ఏక్తా హౌస్ అంటేనే అన్ని కులమతాల ఐక్యతకు ప్రతీకకు అద్దమన్నారు. సుమారుగా 200 మంది




అభిమానులు, మిత్రులు ,మహిళలు ,యువత, వృద్ధులు రావడం తమ మీదున్న ప్రేమ వానికి నిదర్శనం అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా వారు తమ మనసులో మా పేరును చల్లగా నివ్వకుండా చెరగని నవ్వులతో సంతోషంగా వస్తూ పలకరిస్తున్నారంటే వారి ప్రేమకు మేము అజనాత్మ 0 రుణపడి ఉంటామన్నారు. చూడగానే తమ వద్దకు ఉర్దూలు వచ్చి ఆలియనం చేసుకుని బిడ్డను ఎలాగైతే ఆప్యాయతగా ముద్దాడుతారో తమన్ అలా చూసుకోవడం అంతం మందిలో వారిని మేము మాతృమూర్తిని చూసుకుంటున్నారు అన్నారు. ప్రజాభీష్టం మేరకు రానున్న ఎన్నికల్లో మా ప్రయాణం ఉంటుందన్నారు. ప్రజలే మాకు యజమానులని, మేము వారికి సేవకులమన్నారు. గతం నుండి ప్రజాసేవకు అంకితమైన మేము ఎప్పటికీ వారికి సేవ చేయడంలోనే ఆనందం ఉందని భావిస్తామన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా కొన్ని వేల మంది ఆప్యాయత, అనురాగాలు, విశ్వాసం, నమ్మకం మాకు దక్కడం వేల కోట్లతో సమానం అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో అన్ని మతాల గురువులతో పూజలు, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సమస్యలుంటే అందరం కలిసి పరిష్కరించుకొని ముందుకు వెళ్దామని సూచించారు.

**- నా సహకారం లేనిదే ఇల్లందులో ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవడం కష్టం**

.. తన సహకారం, మద్దతు లేనిదే ఇల్లందులో ఎవరైనా ఎమ్మెల్యేగా విజయం సాధించడం కష్టతరంగా మారుతుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మాటలు అక్క సుతోనో.. అహంకారంతోనో అన్నట్లదని ప్రజలను మరచిపోయి నియంతగా పాలించే వారందరికీ ఇది వర్తిస్తుందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన తర్వాత ప్రజలనే పట్టించుకోకుండా తమ స్వలాభం, స్వార్థం కోసం రాజకీయ నాయకులు పనిచేయడం ఇల్లందు రాజకీయ దౌర్భాగ్యం అన్నారు. పేదలను ఏనాడైతే నాయకుడు మరచి పోతారు. ఆనాటి నుండి వారికి దురదృష్టం వెంటాడుతుందన్నారు. ఇన్నేళ్లుగా ప్రత్యక్షంగా రాజకీయంగా ప్రజలకు సేవ చేయలేకపోయినా నేడు ఏక్తా హౌస్ ప్రారంభోత్సవానికి ప్రజలందరూ తరలిరావడం ఆప్యాయత, సంతోషాన్ని అన్ని మున్సిపాలిటీల ప్రజల తమ పై చూపడం దీనికి నిదర్శనం అన్నారు. నిజాయితీ, నిబంధనతో ప్రజాసేవ చేసిన వారికి తప్పకుండా ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాబలం తనకు సంపూర్ణంగా ఉందని నా ప్రయాణం ఎటువైపు ఉండాలో ప్రజలు, అభిమానులు, మిత్రులు నిర్ణయిస్తారన్నారు. క్యాంపు కార్యాలయం ప్రారంభించుకోవడం కోసం అహర్నిశలు కష్టపడిన యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఖమ్మం నుంచే బీఆర్ఎస్ పతనం ఆరంభం

**మొదటి పేజీ తరువాయి..**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ అంతం ఖమ్మం జిల్లా నుంచే ఆరంభమవుతుందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జోస్యం చెప్పారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన ప్రజా ఉద్యమ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వచ్చే నెల మొదటి వారంలో ఖమ్మంలోనే ముగిస్తుందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ముగింపు బహిరంగ సభను భారీగా ఎవరు ఊహించని విధంగా నిర్వహించబోతున్నామని అన్నారు. ఆ బహిరంగ సభకు వచ్చే జనంతోనే బీఆర్ఎస్ పార్టీ అంతానికి పునాదులేయ్యబోతున్నామని వారు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించనున్న పీపుల్స్ మార్చ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పీపుల్స్ మార్చ్ ముగింపు సభకు పట్టణ, మండల గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హత్ సే హత్ జోడో యాత్ర స్ఫూర్తితో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈ నెల 2 నుండి 5వ తేదీలలో ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని, అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధినాయకుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆరోగ్యం సహకరించక పోయినా ప్రజల మధ్యే తిరుగుతూ భట్టి విక్రమార్క చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆయన ముగింపు సభను జయప్రదం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిలుపు అందకపోయిన తప్పకుండా సభకు హాజరుకావాలని కోరారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చే జనం చూసి బీఆర్ఎస్ పార్టీ నేతల్లో, మతతత్వ పార్టీ బీజేపీ గుండెల్లో రైలు పరుగెత్తాలని సూచించారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభ రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపు కాబోతుందన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. సీఎల్పినేత భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోద్ నియోజక వర్గం పిప్పిరీ గ్రామంలో మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. అందులో భాగంగా పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు నాయకత్వంలో పొన్నేకల్లు దగ్గర పీపుల్స్ మార్చ్ ఫైలాన్ ఆవిష్కరించడం జరుగుతుందని అనంతరం ముగింపు సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. నగర పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు భారీగా జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పాలేరు పీసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు, వైరా పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిధ్ హుసేన్,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరి కిరణ్,నాయకులు హఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, పెద్దబోయిన దుర్గాప్రసాద్,తోట జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లిలో విజయవంతమైన వైద్య శిబిరం

**600 మందికి వైద్య పరీక్షలు**

**40 మందికి శస్త్ర చికిత్సలకు సిఫారసు**



**(కూసుమంచి-విజయం న్యూస్)**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా శాఖ సేవలు ప్రశంసనీయమని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆదివారం ఐఎంఏ ఖమ్మంజిల్లా శాఖ బాగం రంగయ్య మెమోరియల్ పాలి క్లినిక్ సౌజన్యంతో కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ అనుభవం కలిగిన వైద్యులు అధునాతన పరికరాలతో వైద్యపరీక్షలు నిర్వహించడం, ఉచితంగా మందులు అందించడం వైద్యుల, వివిధ ఆసుపత్రుల సేవా భావాన్ని తెలియ జేస్తుందన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్ రావు మాట్లాడుతూ యశోద (కార్డియాలజీ) మమత ఆసుపత్రి ఖమ్మం మరియు శ్రీరక్ష ఆసుపత్రి ఖమ్మం సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఐఎంఏ సభ్యులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించగా డాక్టర్ శశికుమార్ (యూరాలజి), డాక్టర్ వేణుగోపాల్ (నేఫ్రాలజీ), డాక్టర్ జగదీష్ (న్యూరో సర్జన్), డాక్టర్ ప్రసాద్ వీరగంధం (మోకాలి శస్త్ర చికిత్స విభాగం), డాక్టర్ కృష్ణప్రసాద్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ తన్మయ్ (న్యూరో సర్జన్)తో పాటు వివిధ రకాల వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 40 మందికి వివిధ విభాగాలకు సంబంధించి శస్త్ర చికిత్సల కొరకు సిఫారసు చేయడం జరిగిందని కిషన్ రావు తెలిపారు. 80 మందికి గుండె సంబంధిత 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మల్లేపల్లి, ముఠాపురం, రాజేశ్వరపురం గ్రామాలతో పాటు నేలకొండపల్లి, కూసుమంచి పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరానికి వచ్చి వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ తేజావత్ సురేష్, డాక్టర్ బిఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి వెంకట్రామయ్య

- **ప్రజల మధ్యే ఉండేవారు**
- **ఆయన మృతి తీరని లోటు**
- **ఆయనతో ఎంతో అనుబంధం ఉంది**
- **వెంకట్రామయ్యకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళులు**



**ఖమ్మం, జూన్ 25(విజయం న్యూస్):** స్వర్గీయ వల్లంకొండ వెంకట రామయ్య ప్రజల మనిషి అని , నిత్యం ఆయన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నిత్య కృషివలుడని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు . ఇటీవల మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వల్లంకొండ వెంకట్రామయ్య దశ దిన కర్మను పురస్కరించుకొని ఎంపీ నామ ఆదివారం ఇక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు ఆయనతో తనకున్న అవినా భావ సంబంధాన్ని గుర్తు చేసుకొని బాధ పడ్డారు. ఈ సందర్భంగా ఎంపి నామ మాట్లాడుతూ వెంకట్రామయ్య విప్లవాత్మక భావాలు కలిగిన ప్రజా జీవి అని అన్నారు. యుక్త వయసులో విప్లవాత్మక భావా లకు ఆకర్షితులైనప్పటికీ స్వర్గీయ నందమూరి తారక రామా రావు టీడీపీ పార్టీ స్థాపి ంచిన తర్వాత ఎన్టీఆర్ భా వాలకు ఆకర్షితుడై టిడిపిలో చేరి ఎన్నో ఉన్నతమైన పద వులు అధిరోహించి ప్రజా సేవలో గడిపారని అన్నారు. అప్పటి రాష్ట్ర రజక కార్పొ రేషన్ చైర్మన్ గా, టిడిపి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ,సీనియర్ నేతగా మంచి పేరు గడించారని అన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం చనిపోయేంతవరకు ప్రజా సేవలోనే గడిపిన గొప్ప ప్రజా నాయకుడని నామ నాగేశ్వరరావు కొనియాడి, ఘనంగా నివాలర్పించారు.బీసీ నాయకునిగా కూడా వల్లంకొండ వెంకట రామయ్య విస్తృతమైన సేవలు అందించా రని చెప్పారు. చనిపోయేంత వరకు కూడా నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి, ప్రజల మని షిగా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. ఆయన మృతి జిల్లా ప్రజలకు తీరని లోటని సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్లు తెలిపారు .ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



# రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

**ఇంటింట బీజేపీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నకిరికంటీ వీరభద్రం**

**(కూసుమంచి-విజయం న్యూస్)**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేలా తెలంగాణలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పిలుపు మేరకు గ్రామ గ్రామంలో ఇంటింటికి బీజేపీ అనే కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో గల చౌటపల్లి గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మోడీ సాధించిన విజయాల గురించి వివరిస్తూ కరపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలు పరిపాలనలో అనేక కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ, రైతు సంక్షేమానికి మహిళా సాధికారత, ఆరోగ్యపరమైన మరియు మధ్యతరగతి వారికి ఇలా ఎన్నో పథకాల గురించి కరపత్రాలు ఇస్తూ వివరించడం జరిగింది. ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా నాలుగు కోట్ల మందికి ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా 12 కోట్ల రైతులకు ఏడాదికు6000 రూపాయలు ఆర్థిక సహాయం, ఆయుష్మాన్ భారత్ ద్వారా 1,60,000 ఆరోగ్య కేంద్రాన్ని ఇచ్చిన ఘనత మన ప్రియతమా మోడీదని, ఈ కార్యక్రమాన్ని సంబంధించి మోడీకి మద్దతు తెలుపుతూ 9090902024 కు మిస్డ్ కాల్ ఇవ్వండి ప్రధానమంత్రి మద్దతుకు తెలపండి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దామల్ల ప్రభాకర్, ఓబిసి మండల అధ్యక్షుడు సోమనపల్లి వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు




# మహారాష్ట్ర పర్యటనకు మంత్రి పువ్వాడ

**సీఎం కేసిఆర్కి తోడుగా పువ్వాడ అజయ్ ప్రయాణం..**

**రెండు రోజులపాటు అక్కడే నేతలు..**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ నెల 26, 27 తేదీల్లో మహారాష్ట్రలో పర్యటించనున్నారు. సీఎంతో పాటు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటిస్తారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రానికి సోలాపూర్ చేరుకుంటారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు భారీ కాన్వాయ్‌గా తరలి వెళ్లనున్నారు. ఆ రాత్రి అక్కడే బసచేస్తారు. ఈ సందర్భంగా సోలాపూర్‌లోని పలువురు మహారాష్ట్ర నేతలు, తెలంగాణ నుంచి వెళ్లిన చేనేత కార్మికుల కుటుంబాలు సీఎం కేసీఆర్‌ను కలిసే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మంగళవారం (ఈనెల 27న) ఉదయం సోలాపూర్ జిల్లాలో పండరిపూర్‌కు చేరుకొని అక్కడి విఠోభారుక్మిణి మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోలాపూర్ జిల్లా ప్రముఖ నాయకుడు భగీరథ్ బాల్కే సహా పలువురు నేతలు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తిరిగి ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ వస్తు న్న క్రమంలో దారాశివ్ జిల్లాలోని శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హైదరాబాద్‌కు అదే రోడ్డుమార్గాన చేరుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## గృహలక్ష్మి పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేయాలి

**ఏన్కూరు. జూన్ 25 (విజయం న్యూస్)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని నిరుపేదల అర్హులందరికీ వర్తింపజేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు గుగులోత్ బావ సింగ్ ఆదివారం వరకు ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేనివారు చాలామంది ఉన్నారని వారికి వెంటనే ఫుడ్ సెక్యూరిటీ కార్డు లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రస్తుత పరిస్థితుల్లో గృహ నిర్మాణానికి మూడు లక్షలు సరిపోవని, ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల నుండి నిరుపేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## వర్షం కోసం పూజలు

**ఏన్కూరు జూన్ 25 (విజయం న్యూస్):**

తొలకరి జల్లులకు మురిసిన రైతన్నలు దుక్కిలు దున్ని విత్తనాలను వేశారు. మండలంలో చిరుజల్లుల తప్ప పెద్దగా వర్షం లేకపోవడంతో రైతన్నలు సందిగ్ధంలో పడ్డారు.వరుణుడు కరుణించి వర్షాలు పడాలని కోరుతూ...మండల కేంద్రమైన ఏన్కూరులోని మహిళలు నీళ్ల బిందెలను ఎత్తుకొని ఊరేగింపుగా బయలు దేరి చెరువు కట్ట బజార్ దగ్గర ఉన్న ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి అమ్మ వారి నెత్తి పైన నీళ్ల బిందెలతో జలాభిషేకాలతో పాటు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.ఈ పూజా కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి బిందెలతో నీరుని ఎత్తుకొని ముత్యాలమ్మ గుడి చుట్టూ తిరుగుతూ.. వర్షాలు కురిపించు తల్లి.. చల్లగా చూడాలంటూ పూజలు నిర్వహించారు. వరుణు దేవుడు సకాలంలో వర్షాలు కురిపించాలని గ్రామ దేవతకు జలాభిషేకాలు చేయడం జరిగిందని మహిళలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏన్కూరు. ఎంపీటీసీ.2.చీరాల కృష్ణవేణి, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

**(ఖమ్మం-విజయం న్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలో యాదవుల అత్యంత ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర వేడుకలు ఆదివారం కూసుమంచి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు ఆషాడమాస ప్రారంభం నుంచి ఏర్పాట్లు ప్రారంభించి ఆదివారం వేకువ జాము నుంచే ముక్కులు తీర్చుకునేందుకు ముస్తాబై



నైవేద్య తీర్థప్రసాదాలు చేసే ఉదయమే ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరగా గంగమ్మ గుడి వరకు దారి పొడుగునా యువకులు పెద్దలు డమరుకం మంగళ వాయిద్యాలతో చేస్తూ సందడిగా గంగమ్మ గుడి వరకు పాల్గొన్నారు తదుపరి అమ్మవారికి భక్తులు పూజలు చేస్తూ సకల జీవులను క్షేమంగా చూసి పాడిపంటలతో పశువు జీవాలను చల్లగా కాపాడు తల్లి అంటూ గంగమ్మ ని వేడుకుంటూ బోనాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నా గంగమ్మ వేడుకతో గ్రామంలో ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ ఆడెపు వెంకన్న, బారీ వీరభద్రం, ఆడెపు వెంకన్న, పసల వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేశ్వర్లు, బారీ శేఖర్, ఆడెపు గుర్రప్ప, బారీ రమేష్, యాదవ్ పెద్దలు పాల్గొన్నారు.

# గల్లీలో సిగపట్లు.. ఢిల్లీలో కౌగిలింతలు

**బీఆర్ఎస్, బీజేపీలది అక్రమ మైత్రి**
**ప్రజలను మోసం చేసేందుకే రెండు ప్రభుత్వాల డ్రామాలు**
**తెలంగాణ ప్రజలు ఆ రెండు ప్రభుత్వాలకు గట్టి బుద్దిచెప్పడం ఖాయం**
**బీఆర్ఎస్, బీజేపీపై మండిపడిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్**

**(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)**



బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు గల్లీలో సిగపట్లు పట్టుకుని, ఢిల్లీలో అలింగనాలు చేసుకుంటున్నారని, ప్రజలను మోసం చేసేందుకే ఆ రెండు పార్టీలు డ్రామాలుడుతున్నాయని, తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలకు సరైన బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని, మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 58వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఈరోజు కల్లూరు మండలంలోని తెలగారం, మర్లపాడు గ్రామంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టగా సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాట్నాలో ప్రతిపక్షాలన్నీ బిజెపికి వ్యతిరేకంగా సమావేశం అవుతుంటే, బీఆర్ఎస్ నాయకులు మాత్రం బీజేపీ నాయకులతో సమావేశం అవుతున్నారు. ఇది దేనికి సంకేతమని ప్రశ్నించారు. గతంలో థర్డ్ ఫ్రంట్ అంటూ దేశం మొత్తం తిరిగిన కేసీఆర్ నేడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలకోసం తెచ్చుకొన్న తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసిఆర్ తన బిడ్డ కవిత కోసం తాకట్టు పెట్టారా..? అని అడిగారు. లిక్కర్ స్కాంలో బలమైన సాక్ష్యాలున్నాయంటూ కవితను నాలుగుసార్లు ఆఫీసుల చుట్టూ తిప్పిన సీబీఐ, మరి ఆ తరువాత ఆమెను అరెస్టు ఎందుకు చేయలేదో..? అసలు జాబితాలో ఆమె పేరే లేకుండా ఎందుకు తొలగించాల్సి వచ్చిందో.? సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ మంత్రుల మీదఈడీ దాడులుంటాయి కానీ అరెస్టులు ఎందుకు ఉండవని ప్రశ్నించారు. బీజేపీ ముఖ్యమంత్రులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా దొరకని అమిత్ షా అపాయింట్మెంట్ గాలి కంటే వేగంగా కేటీఆర్ కు దొరుకుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అడే అత్యుత్తమ నటనకు ప్రజలు కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో ఓడించేవిషయంలో అవార్డులు, రివార్డులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చిమ్మిరాల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి మోహనరావు, దొబ్బల మోహనరావు, వంగల రామారావు, తొలికొండ శ్రీను, రెడ్డిచర్ల కృష్ణ మూర్తిరాజు, ఇంటూరి వెంకటి, నెలకుర్తి ప్రసాద్, నగేష్,రెడ్డి గోపి, ఎన్రోలర్ రవీంద్ర, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పుల్లారావు కాంగ్రెస్ నాయకులు తోట జనార్ధన్, చుక్కా, పోతురాజు నరేంద్ర ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

- **మూడు లక్షల మందితో బహిరంగ సభ**
- **హాజరుకానున్న రాహుల్ గాంధీ, నలుగురు సీఎంలు, జాతీయ స్థాయి నాయకులు**
- **సభాస్థలాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ప్రజలు బ్రమ్మరథం పడుతున్నారని,ఆ పాదయాత్ర ఈ నెల 28న ఖమ్మం జిల్లాకు చేరుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి సంభానీ చంద్ర శేఖర్ అన్నారు.ఖమ్మం జిల్లా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, నగర పార్టీ అధ్యక్షులు జావిద్ ప్రతినిధి బృందం వచ్చే నెలలో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ స్థలాలను పరిశీలించారు. ఎస్ఆర్ బిజెయన్అర్ కాలేజ్, సర్దార్ పటేల్ స్టేడియం పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలోవారు మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా బొద్ నియోజకవర్గంలో ప్రారంభమైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర 15 జిల్లాలు ముగించుకుని ఈనెల 28 ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. జులై 2న లేదా 4న పాదయాత్ర ముగింపు సభను ఖమ్మం నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ భారీ బహిరంగ సభను 3లక్షల మంది కార్యకర్తలతో నిర్వహించనున్నామని, ఈ సభ రాష్టంలోనే తిరుగులేని శక్తిగా మారబోతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. అందు కోసం మూడు స్థలాలను పరిశీలించామని, అందులో ఏదో ఒక స్థలాన్ని ఎంపిక చేసి మంగళవారం వేదికను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సభను సక్సెస్ చేసేందుకు ప్రజలందరు తరలిరావలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ ఛీఫ్ రాహుల్ గాంధీ హాజరవుతారని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని సెగ్మెంట్స్ నుండి సభకు భారీగా ప్రజలు హాజరు కాబోతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పాలేరు పీసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు, వైరా పీసీసీ సభ్యులు, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుసేన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరి కిరణ్,నాయకులు హాఫీజుద్దీన్,పెండ్ర అంజయ్య, పెద్దబోయిన దుర్గాప్రసాద్,తోట జనార్దన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలోనే పొంగులేటికి షాక్

- ప్రధాన అనుచరులపై కేసులు.. అరెస్ట్ వారెంట్ లు
- పాతకేసులు తిరగతోడుతున్న ప్రభుత్వాలు
- మువ్వా విజయ్ బాబుపై సీబీసీఐడీ కేసు
- తుళ్లూరి బ్రహ్మయ్యపై నాన్ బెయిలబుల్ వారంట్ జారీ
- పార్టీలో చేరుతున్నందుకే పొంగులేటి అనుచరులపై కక్ష సాధింపు
- మండిపడుతున్న పొంగులేటి వర్గీయులు





**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు జరిగాయో లేదో..? అప్పుడే ప్రభుత్వాలు పొంగులేటికి, వారి అనుచరగణానికి షాక్ నిచ్చాయి. పాత కేసులను తోడుతూ పొంగులేటి ప్రధాన అనుచరులపై కేసులు నమోదు చేశాయి.. అరెస్ట్ వారెంట్ లను జారీ చేస్తూ తమ నైజాన్ని బయటపెట్టాయి.. ఏడాది క్రితమే ముగిసిన డీసీసీబీ నిధుల స్వాహా కథను తిరిగి మళ్లీ బయటకు తోడి సీబీసీఐడీకి తెలంగాణ ప్రభుత్వం అప్పగించింది. దీంతో సీబీసీఐడీ తక్షణమే డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబుపై కేసు నమోదు చేసింది. అలాగే మరో ప్రధాన అనుచరుడైన డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యపై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. దీంతో పొంగులేటి వర్గీయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారు పార్టీ మారుతున్నారని ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని తెలియగానే వేధింపులకు గురిచేయడం పట్ల సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు . దేశం అంత బీజేపీ ప్రతిపక్షాలపై తమపై కక్ష సాధింపులకు పూనుకున్నదని గగ్గోలు పెట్టినా అధికార పార్టీ ఇప్పుడు చేస్తున్నదేమిటని ప్రశ్నింస్తున్నారు. జిల్లాలో బీఆర్ యస్ ను మట్టి కరిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుసుకొని తమపై కేసులు పెడుతున్నారని అలాంటి వాటికీ భయపడి తాము ఎంచుకున్న మార్గాన్ని మార్చుకోమని డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వావిజయ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య స్పష్టం చేశారు. ఇప్పటికే తాము బీఆర్యస్ లో చేరితే కేసులు లేకుండా చేస్తామని చెపుతున్నారని కబుర్లు కూడా చేశారని ఎవరెన్ని ప్రలాభాలు పెట్టినా తాము శ్రీనివాస్ రెడ్డి తోనే ఉంటామని స్పష్టం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం డీసీసీబీ బ్యాంక్ లో చైర్మన్ గా మువ్వా విజయ్ బాబు గడిసిన ఐదేళ్ల పాటు పనిచేశారు. ఈ సమయంలో రైతులకు ఎల్పీజీ లోన్లు మంజూరు చేశారు. అలాగే ప్రత్యేకంగా రైతులకు రుణాలను మంజూరు చేయించారు. రైతుల కోసం, రైతుల ఆరోగ్యం కోసం సీ స్టార్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ మూడు రైతులకు మేలు చేసేవే అయినప్పటికి అక్కడ అక్రమాలు జరిగాయని, ఇష్టానుసారంగా డబ్బులు రుణాలు ఇచ్చారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డీసీసీబీ పాలక కమిటీ ఆరోపించింది. ఈ మేరకు గత ఏడాది క్రితం హల్ చల్ చేశారు. డీసీసీబీ సీఈవో వీరబాబు ఫిర్యాదు మేరకు ఖమ్మం నగరంలో కేసు నమోదు చేయగా, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డీసీసీబీ నుంచి హడాహుడి చేసినప్పటికి ఫైల్ ముందుకు నడవలేదు. అయితే మువ్వా విజయ్ బాబు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మువ్వా విజయ్ బాబు పాత కేసును మళ్లీ బయటకు తీశారు. అక్రమాలు జరిగాయని చెబుతూనే సీబీసీఐడీకి అప్పగించారు. దీంతో సీబీసీఐడీ అధికారులు మువ్వా విజయ్ బాబుపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అలాగే డీసీసీబీ డైరెక్టర్ తుళూరి బ్రహ్మయ్య ఇటీవలే ఓ భూమి విష౦ంలో గొడవలు జరిగాయి. ఈ క్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్యపై కొందరు దాడి చేశారు. వాస్తవంగా ఈ దాడికి సంబంధించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సింది. కానీ వదిలే శారు. ఆ తరువాత ఓ భూమి వివాదంలో ఘర్ష ణ వాతావరణం జరగ్గా తుళ్లూరి బ్రహ్మయ్యపై కొంద రు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పుడు కొంత హడాహుడి జరిగి నప్పటికి చాలా సైలెంట్ అయ్యింది. ఆ తరు వాత తిరిగి ఇప్పుడు మళ్లీ ఆ కేసు ఓపెన్ అయ్యి ంది. పోలీసులు అరెస్ట్ వారెంట్ ను విడుదల చే శారు. దీంతో ఇద్దరు నాయకులు పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. బెయిల్ వచ్చే వరకు వారు లొంగిపోయే అవకాశం లేదు. అయితే ఏడాదిన్నర తరువాత కాంగ్రెస్ పార్టీ లోకి పొంగులేటి ఆధ్వర్యంలో చేరుతు న్నారనే ఆలోచనతో ప్రభుత్వం కావాలనే పాత కేసులను తిరిగి తోడే ఆలోచనలో ఉన్నారు. ఈ మేరకు కేసులు నమోదు చేసినట్లు ఆయా గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధుల మెప్పు కోసం పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తగిన మూల్యం తీసుకోవడం ఖాయమన్నారు. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కుడి బుజం మువ్వా విజయ్ బాబు అయిత, ఎడమ బుజం తుళ్లూరి బ్రహ్మయ్య అని అంటుంటారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తే మిగిలిన వారు భయపడతారని అనుకుంటున్నారు. కానీ అంతకంటే ఎక్కువ చేసిన పార్టీలు భూ స్థాపితం కావడం ఖాయమన్నారు.

# యూత్ డిక్లరేషన్‌తో యువతకు మేలు

## హాత్ సే హత్ జోడో యాత్రలో మాధవిరెడ్డి

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ హామీలను, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి కాంగ్రెస్ ను అధికారం లోకి తెచ్చుకుందామని గువ్వల గూడెం హాత్ సే హాత్ జోడో లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం లో కొనసాగుతున్న హాత్ సే హాతో జోడో యాత్ర లో భాగంగా ఆధివారం నేలకొండ పల్లి మండలం గువ్వలగూడెం గ్రామం లో నిర్వహించిన కార్యక్రమం లో రామసహాయం మాధవీ రెడ్డి పాల్గొని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశం, మోడీ కెసిఆర్ ల ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన రూపొందించిన కరపత్రాలను గడప గడప కు పంచుతూ ప్రచారం నిర్వహించారు, ఈ సందర్బంగా శ్రీమతి మాధవీ రెడ్డి మాట్లాడుతూ కళ్ళ బొల్లి మాటలతో భూటకపు హామీలతో



అధికారం లోకి వచ్చిన మోడీ, కెసిఆర్ లు 60 సంవత్సరాల కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలను సర్వ నాశనం చేసి ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కారని, దేశం లోని కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య సిచ్చు పెట్టి దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న తరుణం లో దేశాన్ని ఒక్క త్రాటి మీదకు తేవటానికి భారత్ జోడో యాత్ర పేరున కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4080 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ఈ దేశం పట్ల ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ కి గాంధీ కుటుంబానికి ఉన్న అంకిత భావం ఏంటో నిరూపించారని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత ప్రజలలో మార్పు వస్తుంది అని నిరూపిస్తూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి మద్దతు ను తెలుపుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఘనవిజయాన్ని ఇచ్చారని, కర్ణాటక స్ఫూర్తి తో తెలంగాణాలో కూడా కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తేవాలి అని అందులో భాగం గా పాలేరు నియోజకవర్గం లోని ప్రతి నాయకుడు కార్యకర్త కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక చెయ్యబోయ్యే సంక్షేమ అభివృద్ధి ఏంటో, 9 సంవత్సరాల బీజేపీ, తెరాస (బీఆర్ఎస్) అధికారం లోకి వచ్చాక ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గడప గడప కు వెళ్లి ప్రచారం నిర్వహించి రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చెయ్యటం కేంద్రలో, రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తేవటమే ధ్యేయం గా కలసి కట్టుగా పని చెయ్యాలి అని పిలుపునిచ్చారు, అనంతరం గ్రామం లోని యువకులకు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కంపిటేషన్ పైన అవగాహన కల్పించి, ఈ క్విజ్ కాంపిటీషన్ లో అత్యధికం గా నమోదు కావాలని గ్రామ యువకులకు విద్యార్థుల కు పిలుపు ను ఇచ్చారు,ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందుల గురునాథరావు,గ్రామ నాయకులు మందారపు శ్రీనివాస్, కల్లూరి చిన్నకోటయ్య, పెద్ద బంగారు, చిన్న బంగారు, సుబ్బు, వీరాస్వామి, కూసుమంచి మంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య పాల్గొన్నారు.